www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 249 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 28,శుక్రవారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 249 | Rangareddy | Editor : Yela.Purushotham | 28 ,Friday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## దేశవ్యాప్తంగా 'ఆధార్ డాటా' క్లీన్-అప్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు కేంద్రం

- చనిపోయిన 2 కోట్ల మందికిపైగా ఆధార్ కార్డులను డీయాక్టివేట్



**న్యూఢిల్లీ నవంబర్ 27 (నగరనిజం న్యూస్ ): దేశవ్యాప్తంగా 'ఆధార్ డాటా' క్లీన్-అప్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు కేంద్రం తాజాగా ప్రకటించింది. చనిపోయిన 2 కోట్ల మందికిపైగా ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసినట్టు 'భారత విశిష్ఠ గుర్తింపు ప్రాధికారిక సంస్థ' (ఉడాయ్) పేర్కొన్నది. ఆధార్ డాటాబేస్ సమగ్రతను కాపాడటం, గుర్తింపు ఆధారాల దుర్వినియోగాన్ని నిరోధించటమే లక్ష్యంగా ఈ క్లీన్-అప్ కార్యక్రమం సాగినట్టు ఉడాయ్ తెలిపింది.**

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- **రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఆదేశం**




హైదరాబాద్ నవంబర్ 27 (నగరనిజం): రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఆదేశించారు.ఎన్నికల నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు మొదలుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిస్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని,ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు డీజీపీ మహేష్ ఎం భగవత్, మల్టీ జోన్ 2 అడిషనల్ డీజీపీ డీఎస్ చౌహాన్, మల్టి జోన్- 1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఏఐజీ రమణ కుమార్, లీగల్ అడ్వయిజర్ ఇ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## దామరచేడ్ గ్రామ పంచాయతీలో నామినేషన్స్ దాఖలు..







- **హాజరైన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ..**

నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 27:::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని పంచాయతీ ఎన్నికల సందర్భంగా బషీరాబాద్ మండలం దామరచేడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి సతీమణి భారతి గురువారం రోజు నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమానికి పైలెట్ రోహిత్ రెడ్డి కూడా హాజరై ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా భారతి శ్రీనివాస్ రెడ్డి, దామరచేడ్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో గతంలో గ్రామంలో అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న ఇంకా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.తనకు అవకాశం ఇస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పాల్మాకుల్ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన కాంగ్రెస్ నేత రవి నాయక్

- **గతంలో పాల్మాకుల్ సర్పంచ్ గా పనిచేసిన రవి నాయక్**
- **రవి నాయక్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ నేత గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్, తదితర కాంగ్రెస్ నేతలు**



రాజేంద్రనగర్,నవంబర్ 27..(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ సర్పంచ్ స్థానానికి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత కోడావత్ రవి నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం నాడు తొలిరోజు నామినేషన్ల పర్వాన్ని పురస్కరించుకొని ఆయన తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన కోడావత్ రవి నాయక్ కు కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన రవి నాయక్ గతంలో స్థానిక సర్పంచ్ గా, ఎంపిటిసి సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇంతకు ముందు పాల్మాకుల్ సర్పంచ్ స్థానం బీసీ మహిళకు కేటాయించగా ఈసారి ఎన్నికల్లో జనరల్ స్థానంగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోడావత్ రవి నాయక్ మరోసారి సర్పంచ్ పదవికి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు తన నామినేషన్ దాఖలు చేశారు. అయితే సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న రవి నాయక్ కు కాంగ్రెస్ సీనియర్ నేతలు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్,పాల్మాకుల్ సహకార బ్యాంక్ చైర్మన్ శ్రావణ్ గౌడ్,మాజీ ఎంపిటిసి గుడాల కృష్ణయ్య గౌడ్, గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్, ఉమ్లా నాయక్, లాలూ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ నాయక్, బోద్ధం ఆంజనేయులు, సురేష్ బాబు (మాజీ సర్పంచ్), జంగయ్యసంపూర్ణ మద్దతు ప్రకటించారు. శనివారం నాడు రవి నాయక్ సర్పంచ్ పదవికి మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తారని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. గతంలో స్థానిక సర్పంచ్ గా, ఎంపీటీసీ సభ్యుడిగా పాల్మాకుల్ అభివృద్ధి కోసం రవి నాయక్ ఎంతగానో కృషి చేశారని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ప్రస్తుతం జనరల్ స్థానం అయినప్పటికీ ఒక గిరిజన నాయకుడికి అవకాశం ఇవ్వాలని భావించి తామంతా రవి నాయక్ కు మద్దతు ప్రకటిస్తున్నట్లు శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాల్మాకుల్ సహకార బ్యాంక్ చైర్మన్ శ్రావణ్ గౌడ్,మాజీ ఎంపిటిసి గుడాల కృష్ణయ్య గౌడ్, గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్, ఉమ్లా నాయక్, లాలూ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ నాయక్, బోద్ధం ఆంజనేయులు, సురేష్ బాబు (మాజీ సర్పంచ్), జంగయ్య, నీళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండలంలో నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్



**మల్లాపూర్ నవంబర్ 27 (నగర నిజం) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గొర్రె పల్లి, సాతారం ,మొగిలిపేట్, కుస్తాపూర్ ,కొత్తదామరాజు పల్లి, గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను గురువారం అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ పరిశీలించారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలన్నారు. నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడ రిజిస్టర్ లలోనమోదు చేయాలన్నారు.**

## మల్కాపూర్ గ్రామ పంచాయతీలో మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేసిన విజయలక్ష్మి, ఆర్.సి గౌడ్



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 27: వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం మల్కాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేసిన విజయలక్ష్మి చంద్రశేఖర్ గౌడ్ (ఆర్.సి గౌడ్ భార్య).ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న తాండూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ మాజీ ఉపాధ్యక్షులు శంశోద్దీన్, గ్రామ మాజీ ఉప్పసర్పంచ్ షేక్ హసేన్ పటేల్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్న గృహప్రవేశ వేడుక




మియాపూర్, నవంబర్ 27 (నగర నిజం ప్రతినిధి):యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , బండారు మహేందర్ ముదిరాజ్, తాండ్ర రాంచందర్ గౌడ్, రవికుమార్ లతో కలిసి మియాపూర్ గ్రామంలో బండారు శ్రీనివాస్ ముదిరాజ్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, అభివృద్ధిశాంతి సమృద్ధిని సూచించే చెట్టు మొక్కను బహూకరించారు. కొత్త గృహంలో ఆనందం, ఐక్యత, అభివృద్ధి నిండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో వంశీ, రత్నాచారి, సతీష్, కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొని వేడుకను మరింత ఆహ్లాదకరంగా మార్చారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న

# ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 27:::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ పరిధిలో ని సాయిపూర్ లో యువ కాంగ్రెస్ నాయకుడు బంటు వేణు ఆధ్వర్యంలో గురువారం రోజు నిర్వహించిన రక్తదాన శిబిరంలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం రక్తదానం ఎంతో ముఖ్యమని, ఒక రక్తదానం మూడు ప్రాణాలను రక్షించగలదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. యువత సామాజిక సేవలో ముందుండడం ప్రశంసనీయం అని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ కోరారు. ఈ శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లను వ్యక్తిగతంగా ప్రశంసించి, వారి సేవాస్ఫూర్తిని కొనియాడారు. సమాజానికి అండగా నిలుస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమం లో అడ్వకేట్ నర్సింగ్ రావు,బంటు మల్లప్ప, పట్లోళ్ల నర్సిములు, అల్లాపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మండలంలో తొలిరోజు నామినేషన్ల సందడి 11 సర్పంచ్, 22 వార్డులకు దరఖాస్తు



మక్తగూడ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బోకుల శ్రీరాములు



గూడూర్‌లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఉప్పల దయానంద్ గుప్తా



శేరిగూడ భద్రాయపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామపత్రం దాఖలు చేసిన ఎమ్మే యాదమ్మ.. హాజరైన జడ్పిటిసి మాజీ సభ్యురాలు శ్రీలత సత్యనారాయణ.



మల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నర్సింహారెడ్డి..




నందిగామ మండలం చాకలి దాని గుట్ట తండా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న జటావత్ రాజు నాయక్



నందిగామ మండలం బండోని గూడ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పసుల బుచ్చయ్య

షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం కొత్తూరు మండలంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజు నవమాత్రంగా సాగింది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. మండల పరిషత్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, తొలిరోజు మొత్తం 11 సర్పంచ్ స్థానాలకు, 22 వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్లు దాఖలయ్యాయి.– మల్లాపూర్ నుండి 1 సర్పంచ్, 6 వార్డులు మల్లాపూర్ తండా నుండి 1 సర్పంచ్, 3 వార్డులు గూడూరు నుండి 2 సర్పంచ్, 3 వార్డులు– మక్తగూడ నుండి 2 సర్పంచ్, 4 వార్డులు– ఎస్.బి. పల్లి నుండి 2 సర్పంచ్ స్థానాలకు మాత్రమే దరఖాస్తులు అందాయి– పెంజర్ల నుండి 2 సర్పంచ్, 4 వార్డులు.– ఇన్ములనర్వ నుండి 1 సర్పంచ్, 2 వార్డులకు నామినేషన్లు వచ్చాయి. మొదటిరోజు నామినేషన్ల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, రాబోయే రోజుల్లో ఈ ప్రక్రియ మరింత ఊపందుకొని పోటీ పెరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయా పడుతున్నారు.

# కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ మనుమడు యశ్వంత్ గౌడ్ జన్మదిన వేడుకలు




షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం కొత్తూరు మున్సిపల్ కేంద్రంలోని బైపాస్ దగ్గర కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో రిపోర్టర్ బంటారం బాలరాజ్ గౌడ్ కుమారుడు బంటారం యశ్వంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, ఈ కార్యక్రమంలో కొండ రెడ్డి విష్ణుమూర్తి, ఎయిర్టెల్ మల్లేష్, సిట్టింగ్ నరసింహ గౌడ్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, మాదారం ఉమేష్ గౌడ్, కొండ రెడ్డి సాయి, మాదారం కౌశిక్ గౌడ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.




# కాశీ విశ్వనాథ దేవాలయం గంగా హారతి.

## కాశి వారణాసి దేవాలయ సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 27 నగర నిజం కాశీ విశ్వనాథ దేవాలయం ప్రసిద్ధమైన శివాలయం. ఇది ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో, పవిత్ర గంగా నదికి పశ్చిమ ఒడ్డున ఉంది. ఇది శివాలయాలలో అత్యంత పవిత్రమైన పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటి. ఇక్కడ కొలువ ఉన్న మూర్తిని విశ్వనాథుడని, విశ్వేశ్వరుడని అంటారు. కాశీ విశ్వనాథ ఆలయ చరిత్ర చాలా పురాతనమైనది. ఈ ఆలయం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి (కాశీ)లో ఉంది, ఇది హిందువులకు అత్యంత పవిత్రమైన తీర్థక్షేత్రం. గంగా నదిలో స్నానం చేస్తే పాపాలు తొలగిపోయి పునర్జన్మ నుంచి విముక్తి లభిస్తుందని నమ్మకం. ఆలయ ప్రధాన దైవం విశ్వనాథుడు అంటే 'విశ్వానికి పాలకుడు' అని అర్థం. పురాణ ప్రాముఖ్యత: శివుడు మరియు పార్వతి నివాసమైన వారణాసి పునాదులు ఇంకా తెలియవు. వారణాసి భూమిపై మరణించే వ్యక్తి జనన మరియు పునర్జన్మ చక్రం నుండి మోక్షం పొందుతాడని హిందువులు నమ్ముతారు. అలాంటి పుణ్యక్షేత్ర గంగా హారతిని మన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపన్న మరియు కొండ నగేష్ మంజుల తదితరులు. దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది మొదటి జ్యోతిర్లింగం, దీనిని స్వర్ణ దేవాలయం అని కూడా అంటారు. శివలింగం ఒక కాంతి స్తంభం రూపంలో ఉంటుందని నమ్మకం, ఇది భూమిని చీల్చుకుని స్వర్గం వైపు విస్తరించింది.. ఆలయాన్ని "శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం" అని పిలుస్తారు, ఎందుకంటే ఇది కాశీ నగరంలో ఉంది. శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం – వారణాసి అనువదించబడింది ం ప్రధాన దేవతను విశ్వనాథ లేదా విశ్వేశ్వర అనే పేరుతో పిలుస్తారు, అంటే విశ్వానికి పాలకుడు. వారణాసి నగరాన్ని కాశీ అని కూడా పిలుస్తారు అని తెలిపారు.

# ఎన్నికల్లో ప్రచార పోస్టర్లు కరపత్రాలు ముద్రణలో నిబంధనలు పాటించాలి

- ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సూచించిన
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 27 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)వనపర్తి జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రచార పోస్టర్లు, కరపత్రాల ముద్రణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రింటింగ్ ప్రెస్ యజమానులను ఆదేశించారు. గురువారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా కరపత్రాలు, పోస్టర్ల ముద్రణలో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సిన నియమ నిబంధనలపై



అవగాహన కల్పించారు. ప్రచార సామాగ్రి అయిన పోస్టర్లు, కరపత్రాల్లో కులం, మతపరమైన అంశాలను ప్రస్తావించరాదని, అదేవిధంగా వ్యక్తిగత విమర్శలు లేకుండా చూసుకోవాలని సూచించారు. పబ్లిషర్ నుండి ఫారం– ఎ లో డిక్లరేషన్ తీసుకోవాలని, ఫారం ఎ, బి తో పాటు ముద్రించిన 2 కర పత్రాలను జతపరచి కలెక్టరేట్ కు పంపించాలని సూచించారు. ముద్రించిన కరపత్రం లేదా గోడ పత్రిక పై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా ఖచ్చితంగా పేర్కొనాలని, అంతేకాకుండా పబ్లిషర్ పేరు ఫోన్ నెంబర్ ముద్రించాలన్నారు. ఎన్ని పేజీలు ముద్రించారు, అందుకు తీసుకున్న పైకం ఎంత అనే వివరాలు ఫారం – బి లో చూపెట్టాలని సూచించారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# వేములకొండ సర్పంచ్ అభ్యర్థిగా ఏర్పుల వెంకటేశం



- గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధికారికంగా నిర్ణయం

వలిగొండ నవంబర్ 27.( నగర నిజం ) యాదాద్రి–భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ సమావేశమై, ఏకగ్రీవంగా ఎర్పుల వెంకటేశంను సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ సమావేశంలో గ్రామ శాఖ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని తీర్మానం చేశారు. సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ"నా అభ్యర్థిత్వాన్ని ప్రకటించి నన్ను విశ్వసించిన గ్రామ శాఖ నాయకులకు, గ్రామ పెద్దలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రజలు నన్ను గెలిపించి ఆశీర్వదిస్తారని నమ్ముతున్నాను," అని తెలిపారు. తాను గెలిచిన పక్షంలో గ్రామాభివృద్ధిపైనే దృష్టి పెడతానని స్పష్టం చేసిన వెంకటేశం, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు రాబట్టి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ శాఖ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తమతో కలిసి అభివృద్ధి పథకాలను అమలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌కి నామినేషన్ దాఖలు చేసిన పిట్ల చిన్న వెంకటయ్య





రాయపోలు మండలం, నవంబర్ ,27,(నగరనిజం): ఎల్కల్ గ్రామ సర్పంచ్ స్థానానికి బి ఆర్ ఎస్ పార్టీ తరపున పిట్ల చిన్న వెంకటయ్య వారితో పాటు పదిమంది వార్డు సభ్యులతో కలిసి వడ్డేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాపై నమ్మకంతో బీఫామ్ ఇచ్చినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా నేను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని నా యొక్క జీవితం ప్రజలకు సేవ చేయడానికి అంకితం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా పులి పలుపుల రాములు గౌడ్ ఎంపిక



వలిగొండ నవంబర్ 27( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పులి పలుపుల రాములు గౌడ్‌ను ఏకగ్రీవంగా నిర్ణయించారు. గ్రామంలోని కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఈ ప్రకటన వెలువడింది.జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో, గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించగా, పార్టీ అభిప్రాయ సమ్మేళనం అనంతరం రాములు గౌడ్ పేరును తుది అభ్యర్థిగా ఖరారు చేశారు.తరువాత మీడియాతో మాట్లాడిన అభ్యర్థి రాములు గౌడ్ మాట్లాడుతూ“నా అభ్యర్థిత్వాన్ని నిలబెట్టిన గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు. మొగిలిపాక ప్రజల ఆశీర్వాదంతో గెలవనున్నాను. గ్రామాభివృద్ధి నా ప్రధాన లక్ష్యం. మా నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో నిధులు సమకూర్చుకుని గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను” అని తెలిపారు.

# ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఎలాంటి తావు లేకుండా చూసుకోవాలని

- తనిఖీల్లో రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు
- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్



వనపర్తి జిల్లా నగర నిజం నవంబర్ 27:(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ నామినేషన్ స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్య నాయక్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం నాడు గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశలో భాగంగా ఘనపూర్ మండల పరిధిలోని సోలిపూర్, ఉప్పరపల్లి, మాణజిపేట, షాపూర్, ఘనపూర్, మామిడిమాడ, అప్పారెడ్డిపల్లి, ఆల్మైపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటరు జాబితాను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని తనిఖీ చేశారు.?నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజల్ మరియు మరొక వ్యక్తి మొత్తం ముగ్గురిని మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలన్నారు. ?ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ, పారదర్శకతతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారులకు ఆయన తగిన సూచనలు చేశారు.

# గజ్వేల్‌లో సీజన్ 5 రెస్టారెంట్ ప్రారంభోత్సవం






గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్,27,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్డు సమీపంలో ఘనంగా సీజన్ 5 రెస్టారెంట్ ను గడి వెనుక గోపీగౌడ్ సంధ్య, గడి వెనుక భరత రాజ్ జయంతి, మాదిరెడ్డి సంజీవరెడ్డి జానకి, తిమ్మాపురం అనిల్ శ్వేత, చీరాల రమేష్ లత, లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని ఎక్కడలేని విధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మాదగ్గర నాణ్యతతో కూడిన ఇండియన్, చైనీస్, తందూరి, ఇరానీ చాయ్, టిఫిన్స్, బిర్యానీ, ఏసీ హాల్స్, వంటి పదార్థాలు ఫ్యామిలీ లకు అందుబాటులో ఉండి రుచికరమైనటువంటివి ప్రజలకు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కి డీజీపీ ఆదేశాలు

- వనపర్తి జిల్లా భద్రతా చర్యలు, బందోబస్తు ప్రణాళికల గురించి డిజీపీ కి వివరించిన జిల్లా ఎస్పీ సునీత రెడ్డి






వనపర్తి జిల్లా:వనపర్తి నవంబర్ -27 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ ఆధ్వర్యంలో గురువారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికలను పూర్తిగా శాంతియుతంగా, నిఘా లోపం లేకుండా నిర్వహించేందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ స్పష్టం చేశారు. డీజీపీ మాట్లాడుతూ...నామినేషన్ దశ నుండి ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రమశిక్షణతో కూడిన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత ఎన్నికల్లో నేరాల నేపథ్యం ఉన్నవారు, రౌడీ షీటర్లు, అనుమానితులు, ను వెంటనే బైండోవర్ చేయాలని స్పష్టం చేశారు. మండల/స్టేషన్ వారీగా సమస్యాత్మక మరియు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలు ప్రతి అధికారి పూర్తి అవగాహనతో ఉండాలని చెప్పారు. ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజు, ఫలితాల అనంతరం జరిగే విజేత ర్యాలీలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ పాల్గొని, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భద్రతా చర్యలు, బందోబస్తు ప్రణాళికలు, సున్నిత గ్రామాల పరిశీలన వంటి అంశాలను డీజీపీ కి వివరించారు. ఈ దృశ్య సమీక్ష సమావేశంలో వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పి, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వర్ రావు, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, రిజర్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరెకటికల సమస్యలపై పోరాడాలంటే ఏక నాయకత్వం కావాలి

- ఆరెకటికే రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ జమాల్పూర్ బాలరాజ్
- కళ్యాణ్ కర్ నర్సింగరావు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్,27,(నగర నిజం): ఆరెకటికలు అందరూ ఒకే తాటిపై నిలబడి ఒకే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఆరెకటికే రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ జమాల్పూర్ బాలరాజ్ అన్నారు. గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో గజ్వేల్ అరెకటిక సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరెకటికలు అందరూ ఒకే రాష్ట్రం ఒకే ఆరెకటిక అధ్యక్షుడు అనే నినాదంతో బయలుదేరి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నామని, రాష్ట్ర అధ్యక్షుని ఎన్నుకోవడం గురించి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండలం నుంచి ముడు ఓట్లతో నియోజకవర్గం, జిల్లా అలాగే రాష్ట్ర స్థాయి వరకు అందరిని కలిసి చర్చించుకొని రాబోయే రోజుల్లో హైదరాబాద్ మహానగరంలో పెద్ద ఎత్తున ఎన్నికల నిర్వహించి ఆరెకటిక రాష్ట్ర అధ్యక్షుని ఎన్నుకుంటామని తెలిపారు. ఆరెకటికి కుల బంధువులను కలవడంతో ఇక్కడికి వెళ్లిన మంచి స్పందన లభిస్తుందని అలాగే రాష్ట్రంలో అరెకటిక కులస్తుడు ఎవరైనా రాష్ట్ర అధ్యక్ష పోటీలో ఉండవచ్చని ఈ ఎన్నికలు పూరి పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఎన్నికలు విజయవంతం చేసి అరకటిక ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం కళ్యాణ్ కర్ నర్సింగరావు మాట్లాడుతూ ఆరెకటికల యొక్క సామాజిక అంశాలను తెలుసుకోవడానికి ఒక రాష్ట్ర నాయకత్వం ఉండాలనే ఆలోచనతో మా సంఘ పెద్దలు తీసుకున్నట్టు నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నామని, అరెకటికలకు సంబంధించిన అన్ని అంశాల మీద బీసీ కమిషన్ వద్ద గాని, మా సంబంధిత నాయకుల వద్ద గాని మాట్లాడానికి ఒక నాయకత్వం కావాలని అలాంటి నాయకత్వాన్ని అందరూ కలిసి ఒకరిని ఎన్నుకొని ఏక నాయకత్వంలో మన సమస్యల మీద ముందుకు వెళ్లాలనే ఆలోచన మన సంఘ పెద్దల నిర్ణయం హర్షించదగిందని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి తమ వంతుగా సంఘ నాయకత్వం ఏర్పాటులో సహాయం అందజేస్తామని జిల్లా నుండి, ప్రతి మండలం నుండి సభ్యులను ఓటింగ్ లో పాల్గొన్నట్లు చూస్తామని తెలిపారు. అలాగే ఇతర బీసీ సామాజిక వర్గాలు ప్రభుత్వాల నుండి ఎలా లబ్ది పొందుతున్నారో అలాంటివి మన సంఘం కూడా లబ్ది పొందాలంటే ఏక నాయకత్వం ఉండాలని అందుకు అందరు సభ్యులు ఓటింగ్ లో పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరేకటికె కమిటీ వైస్ చైర్మన్ నేతిక రవికుమార్, జనరల్ సెక్రెటరీ దండోతికర్ జితేందర్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ మురళీధర్, కళ్యాణ్కర్ కిషన్, జమాల్పూర్ శ్రీనివాస్, కళ్యాణ్కర్ రమేష్, కళ్యాణ్ కర్ శివాజీ, జమాల్పూర్ విటల్, యాదిలాల్, నందలాల్, రాజు, రామచంద్రం, అశోక్, పెద్ద లక్ష్మణ్, శ్రీనివాస్, బన్సిలాల్, నర్సోజి, కేశు, శంకర్, చిన్న లక్ష్మణ్, రమేష్, తుక్కోజి, రాజు, పవన్, సొన్ లాల్, నిఖిల్, చందులాల్, చిన్న శ్రీను, నాగరాజు, మహేష్, సందీప్, రాజేశ్వర్, సాయికుమార్ పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో నూతన దంపతులను ఆశీర్వదించిన

- రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత





నారాయణపేట జిల్లా: నగర నిజం నవంబర్ 27 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)మక్తల్ నియోజకవర్గంలోని గురువారం నాడు వివిధ వివాహ వేడుకలకు ఆహ్వానం మేరకు మక్తల్ పట్టణంలో ద్వారక ఫంక్షన్ హాల్లో మరియు నర్వ మండలం పాతర్చెడు గ్రామంలో జరిగిన వివిధ వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత మరియు నర్వ, మక్తల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌కి నామినేషన్ దాఖలు చేసిన గుమ్మడి రామవ్వ

రాయపోలు మండలం, నవంబర్ ,27,(నగరనిజం): వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ స్థానానికి బి ఆర్ ఎస్ పార్టీ తరపున గుమ్మడి రామవ్వ వడ్డేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మడి లింగం, రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిరంజీవి ,శ్రీనివాస్ గౌడ్ ,కుమ్మరి యాదగిరి, పాల్గొన్నారు

# ఐమాక్సా..?? ఐబొమ్మా..??

కూకట్పల్లి నవంబర్ 27,(నగర నిజం ప్రతినిధి) :.

ఐమాక్సా..?? ఐబొమ్మా.??
బొమ్మెవడిదైతేనేం
మాక్కావాల్సిందింత వినోదం
అలసిన శరీరానికింత ఆటవిడుపు
భారమైన మనసుకింత మైమరపు
చతుష్షష్ఠికళలన్నీ చలనాలకు దూరమై
చలనచిత్ర రంగమే దిక్కైన రంగస్థలి
ఎన్టోడిని,కిట్టిగిడ్ని ఏలుకున్నతరాలైన
ఎమ్జిఆరు,ఏ ఎన్నారు ఏలబడులకాలమైన
జానపద,పౌరాణిక విరలాశ్చర్యాల
స్వర్ణయుగం ఆకాలపు చలనచిత్ర వినోదం
వారసత్వ హక్కులా రంగాలను ఆక్రమించి
ఆధిపత్య పెట్టుబడుల అత్యాశల కుట్రలతో
చిన్నతెరలు చిదిమేసిన హంతకనట యుగమిది
వినోదంపై విల్లులిరిచి అధికధరల అస్త్రాలతో
అశక్తుడ్ని దోచేసే విలనిజాన్ని నింపుకున్న
అగ్రనటుల అంగడియుగమిది.
ఒక్కరోజు వినోదంతో నెలగడిచే కుటుంబాలెన్నో..!!
రేషను బియ్యాలకు మున్సిపాల్టిబోజనాల్కి
క్యూలుకట్టుదేశమిది
ఉచితంగా బస్సులన్ని గర్భిణులై నడుస్తుంటె
ఐమాక్సుకు సామాన్యుడు చేరువెలా అవుతాడు..!
ఉరిపడిన ఊరితెరలకూపిరెవడు పోస్తాడు.
ఉచితంగా పెరిగొచ్చిన మీసంలా... అభిమాని
అందని ద్రాక్ష పు ఆటను చూడకుండా ఆగేదెలా..?
అందరిలో తనహీరో..గొప్పని చెప్పేదెలా..
ఊరితెరలు సచ్చినా..ఉన్నది చేతిలో సెల్లు
సమాచారవిప్లవాన సామాన్యుడిగెలుపిదొకటి
ఉన్నచోటే ప్రపంచాన్ని దోసిట్లేచూడటం
ఐమాక్సుకు చేరేలేక ఐబొమ్మల ఒదిగిపోతే
పైరసీయని... నష్టమని కోట్లకోట్ల డైలాగులు...
వీక్షకుడికి వినోదాన్ని దూరం చేసిందెవరు..?
ప్రేక్షకుడి నడ్డివిరిచి నగరాలెక్కిందెవరు
అంతులేని అభిమానం-అందని రూపాయితో సంధిని
చేసేదెవరు??
ఐమాక్సా..?! ఐబొమ్మా..!?

-కొండూరి. కోటిబాబు..



## కెనరా బ్యాంకును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు జూపల్లి అరుణ్



కొల్లాపూర్: నగర నిజం నవంబర్ 27 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) కొల్లాపూర్ నియోజక వర్గంలోని కెనరా బ్యాంక్ వారి ఆహ్వానం మేరకు గురువారం నాడు కొల్లాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంకు ను జూపల్లి అరుణ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా జూపల్లి అరుణ్ మాట్లాడుతూ కెనరా బ్యాంకు ద్వారా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో గల రైతులకు వ్యాపారులకు మరియు ప్రజలకు కెనరా బ్యాంక్ సేవలు అందుబాటులో ఉండే విధంగా చేస్తూ కెనరా బ్యాంకు ద్వారా రైతులకు వ్యాపార సంస్థలకు చిరువ్యాపారులకు రుణాలు అందించే విధంగా కృషి చేయాలి అని కెనరా బ్యాంక్ సిబ్బందికి తెలియజేసినారు.కెనరా బ్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జూపల్లి అరుణ్ కి శాలువాతో సన్మానించిన కెనరా బ్యాంక్ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు జూపల్లి అరుణ్ గారితో పాటుగా యన్మనుబెట్ల మాజీ సర్పంచ్ మేకల నాగరాజు కొల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు షేక్ రహీం పాష మేకల శిరీష మరియు కెనరా బ్యాంక్ ఏజీఎం వెంకటేశ్వర్ రెడ్డి మేనేజర్ రవీందర్ రెడ్డి మరియు కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కూకట్పల్లిలో నల్ల చెరువు పక్కన గత 50 ,60 సంవత్సరాల నుంచి నివసిస్తున్న పేద దళితుల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రాధికారులు అడ్డుకుంటున్న స్థానికులు

**హైడ్రా వచ్చి మా ఇండ్లను కూల్చివేస్తే మేము చావడానికి అయినా సిద్ధమంటున్న మహిళలు,**





కూకట్పల్లి నవంబర్ 27,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నల్లచెరువు పక్కన నివసిస్తున్న దళిత కుటుంబాలను హైడ్రా కూల్చి వేస్తున్నారు.అక్కడున్న బాధితులు మాట్లాడుతూ, మేము గత 50,60 సంవత్సరాల నుండి ఇక్కడ నివసిస్తున్నాము మా తాత ముత్తాతల నుండి వస్తున్న ఆస్తి మేము ఎవరి భూమి కబ్జా చేయలేదు ఇది మా పొలము అంటూ నిరసన తెలియజేశారు. సంవత్సరం క్రిందట సిబ్బంది. హైడ్రా భయంతో బుచ్చమ్మ అనే మహిళ ఉరి వేసుకొని చనిపోయింది, అదేవిధంగా మేము కూడా చనిపోవాలా అంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి -కలెక్టర్ నారాయణరెడ్డి

- **శంషాబాద్ (మం) లోని పెద్దతూప్ర లో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి**
- **పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్**






రాజేంద్రనగర్,నవంబర్ 27..(నగరనిజం ప్రతినిధి):గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి. నామినేషన్ల ప్రక్రియ లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పూర్తిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గురువారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామాన్ని సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ తోపాటు తొలివిడత పోలింగ్ కోసం చేపట్టిన చర్యలను గూర్చి కలెక్టర్ నారాయణరెడ్డి శంషాబాద్ ఎంపీడీవో మున్నీ ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ నారాయణరెడ్డి.... పంచాయతీ పోరులో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియ నుండి పోలింగ్ వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ నారాయణరెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా బాధ్యతాయుతంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ నారాయణరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. పోలింగ్ సందర్భంగా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని ఎన్నికల అధికారులతో పాటు పోలీసు అధికారులను కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శంషాబాద్ మండలం లోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన ఏర్పాట్లతో పాటు భద్రతా చర్యలపై అధికారులను ఆరా తీశారు కలెక్టర్ నారాయణరెడ్డి.

- **నామినేషన్ కేంద్రాల గట్టి భద్రతా చర్యలు చేపట్టిన శంషాబాద్ పోలీసులు**

మరోవైపు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి తొలి విడత నామినేషన్ల ప్రక్రియను పురస్కరించుకొని శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. శంషాబాద్ జోన్ డీసీపీ ఆదేశాల మేరకు శంషాబాద్ రాజేష్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి పోలీసు అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో గుంపులు గుంపులుగా నామినేషన్ కేంద్రాలకు అనుమతించొద్దని సీఐ నరేందర్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు.



## శంషాబాద్ మండలంలో తొలిరోజు ముగిసిన నామినేషన్ల పర్వం

### తొలి రోజున నామినేషన్ల దరఖాస్తుకు ఆసక్తి చూపని అభ్యర్థులు

- **శనివారం నాడు జోరుగా నామినేషన్లు దాఖలు చేసే అవకాశం**
- **నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా చర్యలు చేపట్టిన శంషాబాద్ పోలీసులు**



రాజేంద్రనగర్,నవంబర్ 27 (నగరనిజం ప్రతినిధి):పంచాయతీ పోరు నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలంలో తొలిరోజు నామినేషన్ల పర్వం సాదాసీదాగా ముగిసింది. సర్పంచ్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తొలిరోజున నామినేషన్లను దాఖలు చేయడానికి అంతగా ఆసక్తి కనబరచలేదు. దీంతో శంషాబాద్ మండలం లోని 21 గ్రామ పంచాయతీలకు నామినేషన్ల పర్వం మందకొడిగా సాగింది. మరోవైపు నామినేషన్ దాఖలు చేసే కేంద్రాలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్వయంగా సందర్శించడంతో అప్రమత్తమైన పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. శంషాబాద్ మండలంలోని 21 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు తొలి రోజున 17 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. మరోవైపు 21 గ్రామపంచాయతీలకు సంబంధించి వార్డు స్థానాలకు 31 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. నామినేషన్స్ స్వీకరణ కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పరిశీలించారు శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి. తొలి రోజున నామినేషన్లు దాఖలు చేయడానికి అభ్యర్థులు అంతగా ఆసక్తిని కనబరచలేదు. దీంతో తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ మందకొడిగా సాగింది. కాగా శుక్రవారం నాడు అష్టమి కావడంతో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఈ నేపథ్యంలో చివరి రోజు అయిన నవంబర్ 29 శనివారం నాడు పారి ఊరేగింపుగా తరలి వెళ్లి నామినేషన్లను దాఖలు చేయాలని వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు భావిస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు సాగిస్తున్నారు.

## ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన

- **శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజి లేదు ఎంతటి వారినైనా కఠిన చర్యలు తప్పవు**
- **జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.**





వనపర్తి జిల్లా: నగర నిజం గోపాల్ పేట్ నవంబర్-27: గురువారం నాడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల దృష్ట్యా గోపాల్ పేట్, మండలంలోని గోపాల్ పేట్, తాడిపత్రి, గ్రామపంచాయతీలు మరియు ఎదుల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదుల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ మరియు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. ఆకస్మికంగా పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో ఎస్పీ గారు ప్రత్యేకంగా మాట్లాడి, ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరుగేలా పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ఎన్నికలలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు. ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు.” అని స్పష్టం చేశారు.జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వర్ రావు, కొనపర్తి సిఐ కృష్ణయ్య గోపాల్పేట్ ఎస్సై, నరేష్, రేవల్లి ఎస్సై, రజిత, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వివేకానంద నగర్ లో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవాలు వైభవంగా జరిగాయి

- **ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొన్నారు,**
- **ఈ కార్యక్రమంలో స్వాముల ఆహ్వానం మేరకు నిర్వాహకులు రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు,**



కూకట్పల్లి నవంబర్ 27,(నగర నిజం ప్రతినిధి) :కెపిహెచ్బి కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం, కూకట్ పల్లి ఎ.వి.బి. పురంలోని శివాలయం, వివేకానంద నగర్ కాలనీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం రోజు సాయంత్రం భక్తిశ్రద్ధల మధ్య హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి మిత్రులు భీమా గౌడ్, ధారా సింగ్, అమరేందర్ రెడ్డి, స్వాముల ఆహ్వానం మేరకు, ఈ మహోత్సవాలలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి దివ్య దర్శనం గావించారు, కార్యక్రమ నిర్వాహకులు రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు.అనంతరం రాజేశ్వరరావు గురుస్వామి మాట్లాడుతూ, “అయ్యప్ప స్వామి భక్తి మనలో నియమం, నిబద్ధత, సేవాభావం వంటి విలువలను పెంపొందిస్తుంది. భక్తిరసంతో జరిగే ఇలాంటి పవిత్ర మహోత్సవాలు మన సమాజానికి ఏకత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. మన యువతలో సంస్కారాలను, పెద్దల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించే శక్తి ఈ పడిపూజలలో ఉంది. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతితో నిండిపోవాలని కోరుకుంటున్నాను.”ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్సీ కోదండరాం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం



ఘట్కేసర్ నవంబర్ 27 (నగర నిజం ప్రతినిధి) హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని గౌరవ ఎమ్మెల్సీ కోదండరాం అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
తెలుగు దిన పత్రిక
28 శుక్రవారం,నవంబర్,2025

# (హీల్యాండ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) బ్రూక్ బాండ్ వ్యాలీలోని బావి నుండి తాగు నీటి కోసం మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి విజ్ఞప్తి



ఘట్కేసర్ నవంబర్ 27 (నగర్ నిజాం ప్రతినిధి)ఈరోజు ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ ని కలిసి ఘట్కేసర్ లోని (హీల్యాండ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) బ్రూక్ బాండ్ వ్యాలీ లోని బావి నుండి తాగు నీటి కోసం మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి విజ్ఞప్తి మేరకు (హీల్యాండ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి పైళ్ళ వనిత ఘట్కేసర్ మున్సిపాలిటీకి బావి నుండి నీరు వాడడానికి అనుమతినిచ్చిన లెటర్ ని మాజీ ఎంపీపీ ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఈరోజు మున్సిపల్ కమిషనర్ రాజేష్ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఘట్కేసర్ పట్టణంలో ప్రజలు పడుతున్న మంచి నీటి కష్టాలను అధికమించడానికి ఒక మంచి అవకాశానిచ్చిన గౌరవ మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు,మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్,నాయకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్టీఎఫ్ తుప్రాన్ మండల కమిటీ ఏకగ్రీవం



మెదక్ బ్యూరో : నగర నిజం: జిల్లా తూప్రాన్ న్యూస్ నవంబర్ 27:టీఆర్టీఎఫ్ తుప్రాన్ మండల అధ్యక్షులుగా తూప్రాన్ ఎంపీపీఎస్ హెచ్ఎం లక్ష్మణ్ మరియు మండల ప్రధాన కార్యదర్శిగా నరేందర్,జెండాపల్లి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ ఎస్ ప్రభాకర్ రావు తుప్రాన్ మండలంలో పర్యటించి వారి సమక్షంలో మండల కమిటీని ఏర్పాటు చేశారు.టీఆర్టీఎఫ్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం పట్ల టీఆర్టీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ టీఆర్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలయ్య అభినందనలు తెలియజేశారు.టీఆర్టీఎఫ్ రాష్ట్రఅధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు నడుస్తుంది.ఉపాధ్యాయ మిత్రులంతా టీఆర్టీఎఫ్ ను అందరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన మండల కమిటీ సంఘ్ కార్యక్రమాలను ఉపాధ్యాయులకు చేరవేస్తూ,వారికి చేరువ కావాలని సూచించారు.నూతన కమిటీ మాట్లాడుతూ మాపై నమ్మకముంచి భాద్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఉపాధ్యాయుల శ్రేయస్సుకై తమ వంతు భాద్యత నెరవేష్టమని హామీ ఇచ్చారు

# జిల్లా కౌన్సిలర్గా యూపీపీఎస్ నాగులపల్లి హెచ్ఎం నర్సింగరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

**మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 6.**



మెదక్ బ్యూరో: నగర నిజం: .మెదక్ జిల్లా మండలాల్లోని అల్లదుర్గ్ లో 6 సర్పంచ్,రేగోడు మండలంలో 7 సర్పంచ్శంకరంపేట ( ఏ) 8 సర్పంచ్ టేక్మాల్ 5 సర్పంచ్ , 1 వార్డు సభ్యులు పాపన్నపేట 13 సర్పంచ్ హవేలి ఘనపూర్ 16 సర్పంచ్ ,3 వార్డు సభ్యులు జిల్లా వ్యాప్తంగా 55 సర్పంచ్లు,వార్డు సభ్యులు 4 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణను ఈ నెల 27వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ నిర్ణీత సమయంలో నామినేషన్లు దాఖలు చేసేందుకు అన్ని రిటర్నింగ్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారులు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టీ, ఎంసిసి టీములు పటిష్ట పర్యవేక్షణ చేయాలని, ఎన్నికలు నిర్వహణలో ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఏదేని ఫిర్యాదులు కు 24 గంటలు పని చేయు విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 9391942254 నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు.డిసిసి అధ్యక్షురాలిగా ఆంక్ష రెడ్డి తూప్రాన్ ప్రెస్ క్లబ్ అభినందనలు2) తూంకుంట ఆంక్షరెడ్డి నియామకంపై ప్రెస్ క్లబ్ నాయకుల సన్మానం3) సిద్దిపేట డిసిసి చీఫ్గా ఆంక్షరెడ్డి గజ్వేల్లో అభినందనలు వెల్లువ4) మహిళగా ప్రథమంగా

# డిసిసి చీఫ్ ఆంక్షరెడ్డిని ఘనంగా సన్మానించిన విలేకరులు



మెదక్ బ్యూరో, నగర నిజం తూప్రాన్, నవంబర్ 27:సిద్దిపేట జిల్లా డిసిసి కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తూంకుంట ఆంక్ష రెడ్డి నియమితులయ్యారు. ఈ బాధ్యతలను మహిళ ప్రథమంగా స్వీకరించటం అభినందనీయమని తూప్రాన్ ప్రెస్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గజ్వేల్లోని ఆమె నివాసంలో సమావేశమైన ప్రెస్ క్లబ్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సి.ఆర్. జానకిరామ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గైనబైటి భాస్కర్, సీనియర్ విలేఖరులు శివశంకర్ గౌడ్, శివ కృష్ణ గౌడ్ పెద్దిగారి నాగేష్, సర్గల స్వామి, నాగరాజు, రామస్వామి, గడ్డం ప్రశాంత్, మచ్చ యాదగిరి, వెంకటేష్ యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# టెలిఫోన్ కాలనీలో భద్రతార్థం సీసీ కెమెరాల అమరిక







మునగనూరు, 28 నవంబర్, (నగర నిజం) : మునగనూరు గ్రామ పరిధిలో ఉన్న టెలిఫోన్ కాలనీలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కాలనీ సభ్యులు, కమిటీ తో పాటు మునగనూరు పెద్దల సహకారంతో, సంతోష్ నగర్ పోలిస్ డిపార్ట్మెంట్ సర్కిల్ రిఫరెన్స్ ఆధారంగా కాలనీ మొత్తం ప్రాంతంలో కెమెరాల వ్యవస్థ ప్రారంభం అయింది అని కాలనీ ప్రెసిడెంట్ సౌజన్య భారతి తెలిపారు.గత కొన్ని నెలలుగా దొంగతనాలు పెరగడం కారణంగా కాలనీవాసుల ఆందోళన పెరగడంతో భద్రత కోసం ఆధునిక పరికరాల ఏర్పాటు అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కాలనీలో సీసీ కెమెరాల ప్రాజెక్టును ముందుకు తీసుకొచ్చి అమలు చేశారు. కాలనీ భద్రత బలోపేతం లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహకరించిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తా వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సంగీత మోహన్ గుప్తా లకు కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా తాండూర్ స్టోన్ మర్చంట్స్, తాండూర్ మండల క్వారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల నూతన ఇన్స్టాలేషన్ సెర్మనీ

- నాపరాయి పరిశ్రమ అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పాటు
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్పష్టీకరణ







నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 27::వికారాబాద్ జిల్లా తాండూర్ లో నాపరాయి పరిశ్రమ అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పాటు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం తాండూర్ పట్టణంలో తాండూర్ స్టోన్ మర్చంట్స్, తాండూర్ మండల క్వారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల నూతన ఇన్స్టాలేషన్ సెర్మనీ 2025ు28 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తాండూర్ స్టోన్ మర్చంట్స్, తాండూర్ మండల్ క్వారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల అధ్యక్షులు నయీమ్(ఆప్పు), అబ్దుల్ రావుఫ్లతో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారులు తిప్పయ్య, బసనప్పలు ప్రమాణ స్వీకారంచేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..నాపరాయి పరిశ్రమపై వేలాది మంది ఆధారపడి ఉన్నారని.. వారికి అన్ని విధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. మైనింగ్ డైరెక్టర్లతో, అసెంబ్లీలో మైనింగ్ విషయమై సాధక బాధలను మాట్లడడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలోనే తాండూర్ స్టోన్ కి మంచి డిమాండ్ ఉందని తెలిపారు. మూడు నాలుగు ఏళ్లలోపు జిన్నర్తి కి తరలిస్తామని చెప్పారు. అదేవిదంగా తాండూర్ లో కొట్లాది రూపాయలతో అభివృద్ధి పనులతో ముందుకు వెళుతూ కృషి చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా తాండూర్ బై పాస్, తదితర అభివృద్ధి పనులతో ముందుకు దూసుకు వెళుతున్నట్లు అన్నారు. రానున్న రోజుల్లో తాండూర్ రూపు రేఖలు మారేలా అభివృద్ధి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మైన్స్ ఏడి సత్యనారాయణ, విద్యుత్ ఏడి శంకర్ నాయక్,ప్రజా ప్రతినిదులు,అధికారులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నాపరాయి వ్యాపారాలు, యాజమనులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.








# అల్కాపురి ఇషాన్ పోలి క్లినిక్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో










అల్కాపురి, 27 నవంబర్, (నగర నిజం): కొత్తపేట్ డివిజన్ పరిధిలోని అల్కాపురి పార్కు ఎదుటి భాగంలో డాక్టర్ టీ వీ తేజస్ కుమార్ ఆర్థో సర్జన్, స్పైన్ ఎండోస్కోపీ సర్జన్, జాయింట్ రిప్లేస్మెంట్ సర్జన్, డాక్టర్ శిరీష తేజస్ గైనకాలజిస్ట్, ఇన్ఫర్టిలిటీ నిపుణురాలు, లాప్రోస్కోపిక్ సర్జన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఇషాన్ పోలి క్లినిక్లో ఆర్థోపెడిక్, గైనకాలజీ, ఇన్ఫర్టిలిటీ, ఫిజియోథెరపీ విభాగాలలో ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ టీ వీ తేజస్ కుమార్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన వైద్యుల చేత మోకాళ్ల మార్పిడి, తుంటి మార్పిడి, ట్రోమా శస్త్రచికిత్సలు నొప్పి లేకుండా చేయడం తమ ప్రత్యేకత అని తెలిపారు. ఎముకలకు సంబంధించిన వ్యాధులపై అధునాతన పరికరాలతో చికిత్స అందుబాటు ఫీజుతో అందిస్తున్నట్టు వివరించారు. మోకాల నొప్పి ఎందుకు వస్తుంది ఎలా తగ్గించుకోవచ్చన్న వివరాలను తెలియజేస్తూ మోకాళ్ల గుజ్జు వృద్ధికి పిఆర్పి ఇంజక్షన్లతో చికిత్స కూడా చేస్తున్నట్టు చెప్పారు. అదే విధంగా గైనకాలజీ, ఇన్ఫర్టిలిటీ సందేహాలపై సమగ్ర వైద్య సేవలు అందిస్తామని వెల్లడించారు.తమ క్లినిక్ లో ఓపికతో సహృదయంతో వైద్యం అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఇక్కడికి వచ్చి మెరుగైన వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.క్లినిక్ కు తరచుగా వచ్చే రోగులు మాట్లాడుతూ ఇక్కడి చికిత్స ఎంతో నమ్మకాన్ని కలిగిస్తుందని, అత్యవసర ఆర్థోపెడిక్ చికిత్సలలో ఇదొక విశ్వసనీయ కేంద్రంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. **వివరాల కోసం సంప్రదించాల్సిన నెంబర్లు: 9347917048 8143404374**




# అయ్యప్ప శరణ సేవాసమితి ఆధ్వర్యంలో
# 36 రోజులు నిత్య అల్పాహారం





వనస్థలిపురం/నగర నిజం : వనస్థలిపురం హుడా కాలనీ ఫేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో అయ్యప్ప శరణ సేవాసమితి నిర్వాహకులు ఇంద్రసేనారెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో 36 రోజులు నిత్య అల్పాహారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి గురు స్వామి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఇక్కడ నిత్య అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏటా ఏటా స్వాములు పెరుగుతున్నారని అన్నారు. ఈ ఏటా ప్రతిరోజు మూడు నాలుగు వందల మంది స్వాములు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. సనాతన ధర్మం కాపాడుకునేందుకు స్వాములు ఎవ్వరు కూడా హోటల్లలో అల్పాహారం చేయకూడదని ఉద్దేశంతో ఈ నిత్య అల్పాహారం ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అయితే ముఖ్యంగా ఇక్కడ ఇంత రుచికరమైన అల్పాహారం తయారు చేసే లింగమల్లు స్వామికి ధన్యవాదాలు తెలిపారు. దాంతోపాటు తమకు ఎంతగానో సహకరిస్తున్న కాలని అధ్యక్షులు ఆనంద్ రాజ్, ఆలయ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, కాలనీ ట్రెజరర్ సతీష్, ఆలయ ట్రెజరర్ సత్యనారాయణ, ఆలయ అర్చకులు అఖిల్ ఆచార్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో స్వాములు ఈ అల్పాహార కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కొరకు 8019195463 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# అనఘ కృతి అవలూర్ ప్రతిభ పునర్బంధం




రవీంద్ర భారతి, 28 నవంబర్, (నగర నిజం):తెలంగాణకు చెందిన కర్ణాటక సంగీత కళాకారిణి అనఘ కృతి అవలూర్ సీసీఆర్టీ స్కాలర్‌గా గుర్తింపు పొందిన చిన్న వయసులోనే సంగీత రంగంలో తన ప్రతిభను ప్రదర్శిస్తోంది. గురువు హిమాబిందు కొడవటిగంటి మార్గదర్శకత్వంలో సాధన చేస్తూ సబ్‌జూనియర్, జూనియర్ విభాగాలలో అనేక రాష్ట్ర స్థాయి పోటీలలో మొదటి బహుమతులు సాధించిన అనఘ కృతి ది హిందూ మార్గజి మ్యూజిక్ కాంటెస్ట్, స్వరసంభ్రమ అంతర్జాతీయ సంగీత పోటీ వేదికలపై విజయాలు అందుకుంది.విభిన్న రాగాలలో సాంప్రదాయ కృతులకు తన స్వరరేఖలతో అందం చేర్చి డిజిటల్ వేదికల ద్వారా సంగీతాభిమానులకు చేరుకుంటూ కళా ప్రస్థానాన్ని విస్తరించుకుంటోంది. ఇటీవల రవీంద్ర భారతి లో జరిగిన నవ్య నాటక సమితి 50వ ఆల్ ఇండియా సంగీత నృత్య పోటీల్లో అండర్ 18 కర్నాటిక్ వోకల్స్ విభాగంలో రెండవ బహుమతిని అందుకొని అభినందనలు అందుకుంది.భవిష్యత్తులో ప్రొఫెషనల్ కర్ణాటక గాయని కావాలనే లక్ష్యంతో సాగుతున్న అనఘ కృతి సైన్స్ టెక్నాలజీ విషయాలలో ఆసక్తి చూపుతుండగా సంప్రదాయం ఆధునికతల మేళంతో తన సంగీత ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తోంది.

# బీసీల గొంతు కోసినట్లుగా రేవంత్ చర్యలు
## - టిఆర్పి ఆగ్రహం-

**కోట్ల వాసుదేవ్ - తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**బొంగు వెంకటేష్ గౌడ్ - తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

**పున్న కైలాస్ నేతకు పూర్తి మద్దతు - కోమటిరెడ్డి బ్రదర్స్ పై టిఆర్పి ఆగ్రహం**



ఎల్బీనగర్, 28 నవంబర్, (నగర నిజం) :పంచాయతీ ఎన్నికలలో బీసీల రిజర్వేషన్ తగ్గింపుపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకత్వం తీవ్ర ప్రతిఘటన వ్యక్తం చేసింది. జీవో నెంబర్ 46 రద్దు చేసి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు పంచాయతీ, విద్య, ఉద్యోగాలల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేసింది. నైన్త్ షెడ్యూల్లో చేర్పు ద్వారా మాత్రమే రిజర్వేషన్లు శాశ్వతంగా అమలులో ఉంటాయని టిఆర్పి నాయకులు స్పష్టం చేశారు. జీవో నెంబర్ 9 తీసుకురావడం, అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్ సంతకం కాని స్థితిలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగడం బీసీల హక్కులను కోయడమేనని వారు మండిపడ్డారు.నల్లగొండ జిల్లా నేత పున్న కైలాస్ కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ కెరటంలో ముందు వరుసలో పోరాడి, 30 ఏళ్లుగా కాంగ్రెస్ కోసం శ్రమించిన కైలాస్ కు డిసిసి అధ్యక్ష పదవి రావడం కొంతమందిని అసహ్యం పుట్టించినట్లు టిఆర్పి అభిప్రాయపడింది.కైలాస్ నేతకు పదవి రావడాన్ని తట్టుకోలేని కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ ఇన్చార్జ్ నటరాజన్ కు ఫిర్యాదు చేయడం బీసీల పట్ల అన్యాయం అని టిఆర్పి పేర్కొంది. మంత్రి పదవికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని, లేనిపక్షంలో నల్లగొండ జిల్లా ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరించింది.ఈ సమావేశంలో గద్ద గూటి స్వామి ముదిరాజ్, కార్యదర్శి ఆలే వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్. బ్రదర్స్ 16వ
# షోరూమ్ గచ్చిబౌలిలో శుభారంభం





గచ్చిబౌలి, 27 నవంబర్, (నగర నిజం) :ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్ విక్రయ శ్రేణి మరో విజయవంతమైన అడుగుతో పదహారవ దుకాణాన్ని గచ్చిబౌలిలో ప్రారంభించింది. సమాచార సాంకేతికత రాజధానిగా పేరుగాంచిన ఈ ప్రాంతంలో కొత్త దుకాణం ద్వారా సంస్థ తన పరిధిని విస్తరించుకోవడం విశేషం. స్థాపకులు పి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి. ప్రసాద్ రావు, దివంగత పి. సత్యనారాయణలు రూపొందించిన ఈ సంస్థ శ్రేణి సంప్రదాయ – ఆధునిక వస్త్రాలతో వినియోగదారుల విశ్వాసాన్ని అందుకుంది. సరసమైన ధరలు, విశాలమైన వర్ణరంజిత వెరైటీలు, శ్రేణి నాణ్యతతో ఆర్.ఎస్. బ్రదర్స్ నగర ప్రజలకు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తోంది.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ నటి మీనాక్షి చౌదరి ప్రత్యేక అతిథిగా హాజరై కొత్త షోరూమ్ ఆవిష్కరించారు. కుటుంబాలలో ప్రతి తరానికి అనువైన దుస్తులు అందుబాటులో ఉండటం సంతోషకరమని పేర్కొన్నారు. వివాహ వేడుకల కొనుగోళ్లకు తగిన రీతిలో అలరారే అలంకరణతో ఏర్పాటు చేసిన ఈ కొత్త దుకాణం వినియోగదారులకు ఉత్తమ అనుభూతిని ఇస్తుందని చెప్పారు.ఆర్.ఎస్.బి రిటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఈ గచ్చిబౌలి దుకాణాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. సంప్రదాయ వస్త్రాలనుండి సరికొత్త శైలుల వరకు అన్నివిధాల డిజైన్లను అందుబాటులో ఉంచామని చెప్పారు. సంస్థ చైర్ పర్సన్ మరియు పూర్ణ కాల వ్యవస్థాపక డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి కొత్త షోరూమ్ ద్వారా వినియోగదారులతో మరింత సన్నిహితమవుతున్నామని అన్నారు. వ్యవస్థాపక నిర్వహణ డైరెక్టర్ ఎస్. రాజమౌళి దేశవ్యాప్త సంప్రదాయ, సంస్కృతులను ప్రతిబింబించే వస్త్రాల సమాహారం గచ్చిబౌలి దుకాణంలో వినియోగదారులకు సిద్ధంగా ఉందని వివరించారు. పూర్ణకాల డైరెక్టర్ తిరువీధుల ప్రసాద్ రావు కొనుగోలు దారుల విశ్వాసమే సంస్థ అభివృద్ధికి బలమని పేర్కొన్నారు.గచ్చిబౌలి ఆర్.ఎస్. బ్రదర్స్ దుకాణంలో పురుషవస్త్రాలు, పిల్లల దుస్తులు అందుబాటు ధరల్లో లభిస్తున్నాయి. ముఖ్యంగా సంప్రదాయ కంచిపట్టు చీరలు, డిజైనర్ లెహంగాలు, పండగ కుర్తాలు, ఆధునిక వస్త్రాలు, నూతన ఫ్యాషన్ నమూనాలు, పిల్లల కోసం ప్రత్యేక శ్రేణులు అందుబాటులో ఉన్నాయి. కుటుంబంలోని ప్రతి తరానికి నచ్చే వస్త్రాలను ఒకే చోట అందిస్తున్న ఈ దుకాణం షాపింగ్ ప్రేమికులకు పండుగ వాతావరణాన్ని అందిస్తోంది.






# R.S. Brothers inaugurates its 16th showroom in Gachibowli





Gachibowli, 27 November 2025 (NN Digtal):R.S. Brothers has added another milestone to its retail expansion by launching its 16th showroom in the IT hub of Gachibowli. The brand, founded by P. Venkateshwarlu, S. Rajamouli, T. Prasad Rao, and late P. Satyanarayana, continues to lead the textile market with a blend of tradition and modern fashion. With affordable pricing, wide product range, and uncompromised quality, the brand has earned the trust of shoppers across the city.

Popular film actress Meenakshi Chaudhary attended the inauguration as the chief guest and expressed her delight, stating that the new showroom beautifully caters to the clothing needs of every age group, especially for wedding and festive shopping.

Directors of RSB Retail India Ltd. shared that the Gachibowli outlet is specially curated based on customer preferences, offering a perfect mix of traditional and contemporary fashion. Chairperson and Whole-Time Director Potty Venkateshwarlu stated that each new showroom brings them closer to their customers. Managing Director S. Rajamouli mentioned that the branch showcases diverse cultural textiles representing India. Whole-Time Director Thiruvidhula Prasad Rao added that the support and trust of buyers have been the biggest strength behind the company's growth.

The Gachibowli showroom offers men's wear, kids' wear, and a grand collection of silk sarees, designer lehengas, festive kurtas, modern apparel, and premium bridal textiles. With styles suitable for all age groups and occasions, the store promises a complete family shopping experience under one roof.

